హైదరాబాద్ వార్త




నెక్లెస్‌రోడ్డులో బిఆర్ఎస్ నేతలు నిర్వహించిన బతుకమ్మ సంబరాల దృశ్యం

## నిండు మనస్సుతో.. తీరొక్క పూలతో

నగరంలో ఘనంగా నానుబియ్యం బతుకమ్మ సంబురాలు

ఆడిపాడిన మహిళలు, ప్రజాప్రతినిధులు



**నేడు అట్ల బతుకమ్మ**



బతుకమ్మ సంబరాల్లో భాగంగా గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నేతలతో కలిసి చిందేస్తున్న విహెచ్



ఉస్మానియా క్యాంపస్‌లో ఉద్యోగినులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మంత్రి కొండా సురేఖ



కృష్ణానగర్‌లో మురుగునీటి సమస్యను పరిశీలిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

# మంత్రులను కదిలించిన పోలింగ్ బహిష్కరణ నినాదం

- కృష్ణానగర్‌లో దశాబ్దాలుగా వేధిస్తున్న వరద ముంపు సమస్య
- పరామర్శలకే పరిమితమైన ప్రజాప్రతినిధులు
- శాశ్వత పరిష్కారం చూపకపోతే ఓటు వేసేది లేదని స్థానికుల ఆందోళన
- కదిలివచ్చిన మంత్రులు పొన్నం, వివేకా
- అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 24, ప్రభాత వార్త:** యుసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషన్ ఆర్‌వీ కర్ణన్‌లు పర్యటించారు. కృష్ణానగర్‌లో వర్షం కురిసినప్పుడల్లా ఉధృతంగా వరద రావడంతో ఆ ప్రాంతం అంతా జలమయమై స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత దశాబ్దాల కాలంగా ప్రతి వర్షాకాలం ఈ సమస్య తలెత్తడం అక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి వెళ్లడమే కాని ఇప్పటి వరకు శాశ్విత పరిష్కారం లభించలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ ప్రాంతం అంతా వరద నీటితో నిండిపోవడంతో ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. అంతేకాకుండా రాబోయే ఉప ఎన్నికల్లో ఈ ప్రాంతాన్ని శాశ్విత పరిష్కారం చేయకుంటే ఓటును బహిష్కరిస్తామంటూ నిరసనలకు దిగారు. దీని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌లో వరద రాకుండా ఉండటానికి ఉన్న నాలా అభివృద్ధి చేయడానికి తగిన విధంగా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రులు స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా కృష్ణానగర్‌లో కొనసాగుతున్న జీహెచ్ఎంసీ పెండింగ్ పనులపై కూడా మంత్రులు ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో గత కొద్ది రోజులుగా 24 గంటల్లో పడాల్సిన వర్షం 24 నిమిషాల్లోనే పడుతుందని దీంతో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదు కావడం వల్లే ఇబ్బందులు తలెత్తుతున్నా యన్నారు. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రిగా తాను సహచర మంత్రులతో కలిసి నగరంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పర్యటిస్తున్నామన్నారు. కృష్ణానగర్‌లో వరద నీరు ఓవర్ ఫ్లో అయ్యి రోడ్ల మీద నడిచే పరిస్థితి లేదని వాటర్ వర్క్స్, హైడ్రా ఇక్కడికి వచ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని తొలగించి భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన ప్రణాళికలు తీసుకుని ఓపెన్ డ్రైనేజి అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ప్రజలు పనికిరాని వస్తువులను, కవర్ల డ్రైనేజీలో వేయడం వల్లే డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజల సహకారం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు అన్యాయం జరగదు : హైడ్రా కమిషనర్ రంగనాథ్**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఆక్రమణలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తొలగించాలంటూ హైడ్రాకు ఆదేశాలిచ్చినట్లు ఓ ఫేక్ వార్తను ప్రచారం చేస్తున్నారని దాంట్లో ఏమాత్రం నిజం లేదన్నారు. బోరబండ, రహమత్‌నగర్, యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ ప్రాంతాలలో రోడ్డుకు అడ్డుగా ఉన్నా, నాలా సమీపంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఫేక్ వార్తను ప్రచారం జరిగిందన్నారు. చాలా స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్నాయని తాము పేదలను ఏమాత్రం ఇబ్బంది పెట్టమని నివాసాలు ఉన్న గృహాలను హైడ్రా ఏమాత్రం తొలగించమని ఇటీవల గాజుల రామారంలో వందల్లో, వేలల్లో నివాసాలు ఉన్నాయని వాటిని ఏమాత్రం తొలగించలేదని ఆక్రమణలకు గరైన వాటిని మాత్రమే తొలగించామన్నారు.

# రాజేంద్రనగర్‌లో మరో దారుణ హత్య

**-మామను హతమార్చిన అల్లుడు**

**అత్తాపూర్ సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పరిధిలో వరస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఈ నెల 16వ తేదిన కిస్మాత్‌పూర్ బ్రిడ్జ్ కింద జరిగిన మహిళ హత్య కేసు మరవక ముందే తాజాగా బుధవారం ఉదయం వ్యవసాయ వర్సిటీ సమీపంలోని బెంగళూరు జాతియ రహదారి సర్వీస్ రోడ్డులో



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎసిపి శ్రీనివాస్

ఓ వ్యక్తి డెడ్‌బాడి కలకలం రేపింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎసిపి శ్రీనివాస్, సిఐ క్యాస్ట్రో డిఐలు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ....రాజేంద్రనగర్ పరిధిలోని వ్యవసాయ వర్సిటీ సమీపంలోని బెంగళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం వచ్చిందని వెంటనే ఇక్కడికి వచ్చి వివరాలు సేకరించగా మృతుడు మీనాజుద్దీన్ బండ్లగూడకు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా మినాజుద్దీన్‌ను అల్లుడు అర్బాజ్ హత్య చేసినట్లు విచారణలో తెలిందని వారికి కర్ణాటక రాష్ట్రంలోని బాల్కిలోని దుగుల్లుండి గ్రామంలో ఆస్తి తగాదాలు నడుస్తున్నాయని పగా పెంచుకున్న అల్లుడు బుధవారం తెలవారుజామున మృతుడు మొహమ్మద్ మినాజుద్దీన్‌ను బెలెనో కారులోకి ఎక్కించుకొని ముందల కూర్చుబెట్టారు.

సులేమాన్ ఖాన్ డ్రైవింగ్ చేస్తూండగా, అర్బాజ్ వెనక సీటులో కూర్చొని కత్తితో మెడపై పలుసార్లు పొడిచి చంపాడని అతడు మృతి చెందగానే మృతదేహాన్ని అగ్రికల్చర్ యూనివర్సిటీ సమీపంలోని సర్వీస్ రోడ్డులో పడివేసి పారిపోయారని తెలిపారు. నిందితులు మొహమ్మద్ అర్బాజ్ (23) సులేమాన్ ఖాన్ (25)లను అరెస్టు చేసి బెలోనో కారు. రెండు సెల్‌ఫోన్లు, కత్తిని స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించారు.




# ఫోకల్ తిమింగిలాలకు ఎసిబి వణుకు!

- టిజిఎస్‌పిడిసిఎల్‌పై సిఎంఒ నజర్?
- ఆదాయం వచ్చే ప్రాంతాల్లో అక్రమార్కుల జాబితాపై ఆరా
- ఏక్షణంలో ఎసిబి విరుచుపడుతుందోనని పైరవీరుల్లో టెన్షన్
- కొల్లగొట్టిన ఆస్తుల పత్రాలన్నీ రహస్య ప్రాంతాలకు తరలింపుయత్నాలు

- బినామీల ముసుగులో కాంట్రాక్ట్ పనులు
- తక్కువకి అయ్యే పనులకు ఎక్కువ మొత్తంలో అంచనాలు
- విద్యుత్‌శాఖలో ఇంజనీర్ల బాగోతం

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాత వార్త:** టిజిఎస్‌పిడిసిఎల్ సంస్థలో ఫోకల్ ఏరియాలో పనిచేసే ఇంజినీర్లకు ఏసీబీ ఫీవర్ పట్టుకుంది. ఇటీవల ఏడిఈ అబేడ్కర్ ఇళ్లలో సోదాల అనంతరం ఆయన అక్రమాస్తుల చిట్టా యావత్ అధికార యంత్రాగానికి విస్మయం కలిగించింది. ఇలాంటి అవినీతి అనకొండలపై సీఎంఓ దృష్టిసారించింది. నిబంధనలకు విరుద్ధంగా గ్రేటర్ జిల్లాల పరిధిలో ఫోకల్ టు ఫోకల్ పోస్టులు పొంది ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన ఇంజనీర్ల జాబితాపై ఆరా తీసినట్లు సమాచారం. అందులో ముఖ్యంగా ఇబ్రహీంబాగ్, గచ్చిబౌలి, మేడ్చల్, రాజేంద్రనగర్, కందుకూరు డివిజన్ల పరిధిలో పని చేసిన వారిలో ఎక్కువశాతం ఫోకల్ టు ఫోకల్ పోస్టుల్లోనే పని చేసినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో అక్రమంగా ఆయా పోస్టుల్లోకి వెళ్లిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఏసమయానికి ఏసీబీ వచ్చి తమమీద పడుతుందో అని వణికిపోతున్నారు. ఇప్పటికే బ్యాంకు లాకర్లలో దాచిన స్థిర, చరాస్తులకు సంబంధించిన పత్రాలసహా భారీగా కూడబెట్టిన నగదును రహస్య ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

నేను తెలుగు బాష లెక్క..'ఆడా ఉంటా ..ఈడా ఉంటా' అన్న డైలాగ్ అల్లు అర్జున్ డైలాగ్ గుర్తే ఉండుటుంది. ఇప్పుడు డిస్కంలోని ఇంజనీర్లు కూడా ఆదే దారిలో నడుస్తున్నారు. లక్షలు పోసి ఫోకల్ పోస్టుల్లోకి వచ్చాం..పోస్టు మాదే.. కాంట్రాక్టు మాదే అంటున్నారు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎస్ పిడిసిఎల్)సంస్థలో ఫోకల్ (ఆదాయం వచ్చే ప్రాంతాలు), నాన్ ఫోకల్(ఆదాయం పెద్దగా లేని ప్రాంతాలు) అంటూ రెండు భిన్నమైన పోస్టులను సృష్టించారు. గ్రేటర్ జిల్లాల పరిధిలో మెట్రో జోన్, రంగారెడ్డిజోన్, మేడ్చల్ జోన్లు ఉన్నాయి. వీటి పరిధిలో తొమ్మిది సర్కిళ్లు, 26 డివిజన్లు, 65 ఆపరేషన్ సబ్ డివిజన్లు, 213 ఆపరేషన్ సెక్షన్లు ఉన్నాయి. ప్రతి మూడేళ్లకు ఒసారి ఆయా ఇంజనీర్లను ఒక చోట నుంచి మరో చోటికి బదిలీ చేస్తుంటారు. నిజానికి మూడేళ్ల ఫోకల్ పోస్టులో కొనసాగిన ఇంజనీర్లను, ఆ తర్వాతి బదిలీల్లో నాన్ ఫోకల్ పోస్టుల్లోకి బదిలీ చేయాల్సి ఉంది. కానీ డిస్కంలో నిబంధనలకు విరుద్ధంగా ఫోకల్ పోస్టుల్లో పని చేసిన ఇంజనీర్‌కు మళ్లీ మరో ఫోకల్ పోస్టును కట్టబెడుతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కొంత మంది ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతుండగా, మరి కొంత మంది తప్పించుకు తిరుగుతున్నారు.

మిగతా 2లో

## ఐటీ ఉద్యోగి ఆత్మహత్య

**బాచుపల్లి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** దాంపత్య జీవితంలో చెలరేగిన మనస్పర్ధలు ఒకవైపు, ఆర్థికపరమైన ఇబ్బందులు మరో వైపు తోడు కావడంతో మానసికంగా ఇబ్బందులకు గురైన ఐటి ఉద్యోగి తన సొంత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా మార్కాపురంకు చెందిన తోట శ్రవణ్ (32) తన తాత గొడ్డంటి ప్రసన్నాంజనేయులుతో కలిసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రీన్ యు టవర్స్ పూజిత ఎంక్లేవ్‌లో నివసిస్తున్నాడు. వృత్తిరీత్యా శ్రవణ్ ఐటి ఉద్యోగి. శ్రవణ్ ఆరోగ్యం గత కొంతకాలంగా బాగా లేకపోవడంతో తాత ప్రసన్న ఆంజనేయులు మనవడు వద్ద ఉంటున్నాడు. బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ప్రసన్న ఆంజనేయులు పండ్లు కొనుక్కొని వస్తానంటూ రోడ్డుపైకి వచ్చాడు. అనంతరం పండ్లు కొనుగోలు చేసి తిరిగి తన మనవడి ఫ్లాట్‌కు వెళ్లి బెల్ కొట్టగా

మిగతా 2లో



గజలక్ష్మిదేవిగా పెద్దమ్మతల్లి

## బంగారు చీరతో మెరిసిన బల్కంపేట ఎల్లమ్మ

**సంజీవరెడ్డి నగర్/జూబ్లీహిల్స్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ తల్లి బుధవారం గాయిత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బంగారు చీరతో అమ్మవారు మెరిసిన దృశ్యానికి భక్తులు మైమరిచి పోయారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గజలక్ష్మి దేవి అలంకారంలోను, శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబిక దేవి అన్నపూర్ణాదేవిగాను భక్తులకు దర్శనమిచ్చారు.

## కూతురిపై కామం!

**అత్యాచారం చేసిన తండ్రికి జీవిత ఖైదు**

**జగద్గిరిగుట్ట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** కామంతో కళ్లు మూసుకుపోయి, వావి వరసలు మరిచి కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడిన తండ్రికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు జీవిత ఖైదు విధించిది. కన్న కూతురిపై సొంత తండ్రి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన సంఘటనలో బుధవారం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ జీవిత ఖైదుతో పాటు పదివేల జరిమానా విధించింది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనపై బుధవారం ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుడికి కఠిన కారాగార శిక్ష విధించింది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే అనిల్ గౌడ్ తన కూతురిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులు నిర్ధారించి కేసు నమోదు చేసి కోర్టుకు వివరాలను అందించారు. అనిల్ గౌడ్ భార్య ఫిర్యాదు మేరకు జగదిరిగుట్ట పోలీసులు ఫోక్సో యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశారు. కూకట్‌పల్లి ఫాస్ట్ ట్రాక్ కోర్టు బుధవారం ఈ తీర్పుని వెలువరించింది.

## ఉత్త మాటలు కాదు.. పని చేసి చూపిస్తున్నాం

**మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క**

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** మహిళల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఎన్‌బిటి నగర్‌లో 93.50 లక్షలతో నిర్మించిన మహిళా భవన్‌ను వారు ప్రారంభించారు. అనంతరం 29.80లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... చాలా కాలంగా మాటలకే పరిమితమై ఆచరణ కాని పనులు ఇప్పుడు హైదరాబాద్ మొత్తం అమలవుతున్నాయి. దానికి నిదర్శనమే ఈ మహిళా భవనం ప్రారంభోత్సవం. నూతన రేషన్ కార్డులు పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పేదల పంపిణీ ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క. ఫొటోలో పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి తదితరులు

మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

మిగతా 2లో

# తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరు మార్పు

**తెలంగాణ తల్లిగా నామకరణం చేయాలని స్టాండింగ్ కమిటీ సిఫార్సు**

**14 అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు ఆమోదం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. ఈసమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. అందులో ముఖ్యంగా లోయర్ ట్యాంక్ బండ్ నుండి సెక్రటేరియట్ వరకు కనెక్ట్ చేసే ఫ్లైఓవర్‌కు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్‌గా నామకరణం చేస్తూ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అలాగే అల్వాల్ సర్కిల్ లోని చిన్నరాయుని చెరువు నుండి దినకర్ నగర్ వరకు రూ.295.00 లక్షల అంచనా వ్యయంతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు కమిటీ ఆమోదం. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నడపటానికి స్నేహిత స్వయం సహాయక సంఘంతో 3 సంవత్సరాల పాటు ఎంవోయు కుదుర్చుకోవడానికి కమిటీ ఆమోదం. అలాగే 145 వార్డు సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు ప్రస్తుతం ఉన్న మెడికల్ ఇన్సూరెన్స్ పొడిగింపును ఫిబ్రవరి 2026 వరకు కొనసాగించడానికి ర్యాటిఫికేషన్‌కు ఆమోదం. హెచ్ సిటీ ప్రాజెక్ట్ లలో భాగంగా ఆర్.కే.పురం వద్ద (45 మీ. రోడ్డు వెడల్పు) గానూ 52 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం. యాకుత్‌పురలోని ఎస్.ఆర్.టి కాలనీలో లండన్ బ్రిడ్జి పునర్నిర్మాణం - వ్యయం రూ.295.00 లక్షలు కన్సల్టెంట్



స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

సేవల వినియోగానికి కమిటీ ఆమోదం. మల్లేపల్లిలో రూ. 485 లక్షల వ్యయంతో ఫుట్‌బాల్ గ్రౌండ్ ఆధునికీకరణకు కమిటీ ఆమోదం మౌలాలి జీహెచ్‌ఎంసీ వార్డ్ కార్యాలయ భవనం 1వ అంతస్తులో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కమిటీ ఆమోదం. సుబాష్ చంద్రబోస్ నగర్, ఆదిత్య నగర్ (మాధాపూర్) లో రూ. 280 లక్షల వ్యయంతో గ్రేవ్ యార్డుల అభివృద్ధికి కమిటీ ఆమోదం. శిల్పా హిల్స్, కృష్ణానగర్ శ్మశాన వాటిక లను రూ.240.00 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు కమిటీ ఆమోదం. అలాగే టేబుల్స్ ఐటెంలో జీహెచ్‌ఎంసీ పరిమితులలోని అన్ని రిటైల్ మాంసం దుకాణాలు బీఫ్, గొర్రెలు, మేకలు మరియు

మిగతా 2లో

## పండుగలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

-నోబుల్ కళాశాలల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి



విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న నోబుల్ కళాశాలల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** పండుగలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని నోబుల్ కళాశాలల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ముసారాంబాగ్ లోని నోబుల్ డిగ్రీ కళాశాలలు, నవ్య జూనియర్ కళాశాల విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులు ధరించి వివిధ రకాల రంగు రంగుల పూలతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను సుందరంగా పేర్చి పూజలు నిర్వహించి, ఉత్సాహంగా ఆటలు, పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ కళాశాలల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, తెలంగాణ ప్రాంత సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు పండుగలు వాటి విశిష్టత, ప్రాధాన్యత గురించి తెలుస్తుందని తెలిపారు. ప్రకృతితో ప్రత్యక్ష సంబంధం కలిగిన గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. బతుకును కోరే బతుకమ్మను దేవతలా పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విటల్, పార్థసారథి, శారద, జ్యోత్స్న, వెంకటేష్, సంధ్య, ప్రమోద్ లతో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 9 నుండి 12 వరకు బొడ్రాయి ఉత్సవాలు



బొడ్రాయి శంకుస్థాపన పూజలో కార్పొరేటర్, గ్రామ పెద్దలు

**హయత్ నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** హయత్ నగర్ గ్రామంలో అక్టోబర్ 9 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న బొడ్రాయి పండుగకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ తెలిపారు. నేతాజీ యువజన సంఘం పక్కన దసరా గుడి వద్ద బుధవారం నిర్వహించిన బొడ్రాయి శంకుస్థాపన పూజా కార్యక్రమంలో ఆయన గ్రామ పెద్దలు, కులసంఘాల పెద్దలతో కలిసి పాల్గొన్నారు.

## పార్కులలో పనుల పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి సెప్టెంబర్.24.ప్రభాతవార్త** మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులతో కలిసి విష్ణుపురి మరియు భ్రమరాంబికా నగర్ లలోని పార్కులలో దాదాపు మూడు లక్షల రూపాయలతో చెపట్టిన మైంటైనెన్స్ పనులను పరిశీలించారు.ముఖ్యంగా వర్షపు నీరు నిలిచి బురద గుంతలుగా మారిన ప్రదేశాలలో మట్టిని పోయించడం, చెట్ల కొమ్మలను కత్తిరించి సుందరీకరణ పనులు చెప్పట్టడం, నీటి కనెక్షన్స్ బాగు చేయించడం, ఇంకుడు గుంతలు వేయించడం అదే విధంగా రాత్రి పూట మత్తు పదార్దాలు సేకరించిన ఆకతాయిలు, సంఘ వ్యతిరేక పనులు చేస్తుండటం తో పూర్తిగా తాళాలు వేసి కాలనీ సమాఖ్యకు అప్పగించామని సూచించారు.పోలీస్ పాట్రోల్ పెంచాలని పోలీస్ అధికారులను కోరారు. అదే విధంగా మారుతి నగర్ పార్క్ నిర్వహణకు ఇవ్వాల్సిన డబ్బులు కాలనీ సమాఖ్య కు గత 6 నెలలుగా ఇవ్వట్లేదని వెంటనే విడుదల చెయ్యాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మేనేజర్ మహేశ్వరి, రాజు,రమేష్, సుబ్బారావు, జైకృష్ణ, హరినాథ్ గౌడ్, మహేందర్, శంకర్, రాజేష్, రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : హయత్ హుస్సేన్ హబీబ్



సమావేశంలో ప్రసంగిస్తున్న చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హయత్ హుస్సేన్ హబీబ్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని కెసిఆర్ సేవాదళం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు, చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హయత్ హుస్సేన్ హబీబ్ పేర్కొన్నారు. మలక్ పేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని రంగాలలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. త్వరలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాలలో భాగంగా బుధవారం మినీ ట్యాంక్ బండ్ బుద్ధ నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మల్కాజ్గిరి సర్కిల్ ఉప కమిషనర్ జాకియా సుల్తానా, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవులు పాల్గొని బతుకమ్మ ఆడి పాడారు

# తరచూ ధ్వసం అవుతున్న డ్రైనేజీ లైన్లు...ఇబ్బందుల్లో ప్రజలు

### -పాత పైప్ లైన్లను మార్చకపోవడంతో సమస్యలు పునరావృతం



తొర్రూర్ రోడ్డులో కొనసాగుతున్న పైప్‌లైన్ మరమ్మతులు

**హయత్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలను కల్పించడంలో పాలకులు విఫలం అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హయత్ నగర్ డివిజన్లో దశబ్దాల క్రితం వేసిన డ్రైనేజీ పైప్ లైన్లు తరచూ పగిలిపోతుండడం తూతూ మంత్రంగా మారమ్మత్తులు చేసి అధికారులు చేతులు దులుపుకోవడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. హయత్ నగర్ నుండి తొర్రూర్ వెళ్లే మార్గంలో మూడు సార్లు సివరేజ్ లైన్ ద్వసమై రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. అదృష్ట వశాత్తు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. అయితే ఆ రోడ్డులో రోజుల తరబడి వాహనాల రాకపోకలు నిలిపి వేయడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. జాతీయ రహదారికి ఇరువైపులా అదే పరిస్థితి ఇక విజయవాడ జాతీయ రహదారికి ఇరువైపులా ఇదే పరిస్థితి నెలకొంది. వీరబద్ర



జాతీయ రహదారి పక్కన ఏర్పడ్డ గొయ్యి

నగర్ కాలనీ ముఖాద్వారం ముందు, రాఘవేంద్ర హోటల్ సమీపంలో కూడా తరుచూ డ్రైనేజీ పైప్ లైన్ పగిలిపోయి గొయ్యి ఏర్పడుతోంది. పై కాలనీల నుండి వస్తున్న డ్రైనేజీ నీటికి వరద నీరు తోడవుతుండడంతో ఒత్తిడి తట్టుకోలేక పైపులు పగిలి పోతున్నాయి. ఇటీవలి వర్షాలకు మురుగు, వరద ఏకమై హయత్ నగర్లో శ్రీనివాస ఆసుపత్రి నుండి రాఘవేంద్ర, బావర్చి హోటల్ వరకు జాతీయ రహదారిని ముంచేత్తిది. అధికారులు ఇకనైనా తగిన చర్యలు తీసుకుని సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులకు నివేదిస్తూనే ఉన్నా : నవజీవన్ రెడ్డి, కార్పొరేటర్.** డివిజన్ లోని డ్రైనేజీ, వరద నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అధికారులకు నివేదిస్తూనే ఉన్నా. పై కాలనీల నుండి వస్తున్న డ్రైనేజీ కి అనుగుణంగా హయత్ నగర్ లో ట్రక్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే సమస్యకు పరిష్కారం. ఈ విషయాన్ని జలమండలి కమిషనర్ అశోక్ రెడ్డికి సైతం వివరించా. త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం

# ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం : చింతల

**వనస్థలిపురం. సెప్టెంబర్.24.ప్రభాతవార్త** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.కాలనీ సభ్యులు తమ కాలనీ నందు దాదాపు రెండు రోజులుగా డ్రైన్స్ నిండి కాలనీ మరియు చుట్టుపక్కల కాలనీల ప్రవహించడం జరుగుతుందని,కాలనీ నుంచి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము అని వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్‌ని కలిశారు.వెంటనే స్పందించిన రవికుమార్ అట్టి ప్రదేశానికి చేరుకొని అక్కడ పరిస్థితులు స్థానిక ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ఫోన్లో సమాచారం ఇవ్వగా వెంటనే సుధీర్ రెడ్డి ఎల్.బి. నగర్ వాటర్ వర్క్స్ జీ.ఎం.కి ఫోన్ చేసి వెంటనే ప్రదేశానికి గల్పర్ పంపాలని ఆదేశించారు.అలాగే ఆర్.టీ.సీ. కాలనీ రోడ్డు నెంబర్ 3 నందు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు తెలిపారు.దానికి గాను వారు స్థానిక నాయకులు చింతల.రవికుమార్ గారిచే సమన్వయపరచుకొని అట్టి ప్రదేశానికి వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్ తన సిబ్బందితో అట్టి ప్రదేశానికి గల్పర్ తీసుకొచ్చి సమస్య పరిష్కారం చేశారు.అలాగే సీల్ట్ యంత్రం కూడా వచ్చి అందులో ఉన్న సీల్ట్ కూడా తీయడం జరి



ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న సిబ్బంది.

గింది.అలాగే ఎక్కడ అయితే డ్రైన్స్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన డ్రైన్స్ పనులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.దానికి కాలనీ వాసులు సుధీర్ రెడ్డి గారికి మరియు చింతల. రవికుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్.టీ.సీ.కాలనీ అధ్యక్షులు ఆర్.ముకుంద రాజ్,పాపిరెడ్డి, సృజన్ కుమార్,టీ.వెంకటేష్,కె.అరుణ్ కుమార్ గౌడ్,క్రాంతి,జీ.ప్రవీణ్,సూర్ ప్రకాష్,సురేష్, హాజి,అనిల్ కుమార్ గౌడ్,భాస్కర్ శర్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ సొసైటీని చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి చేశాం

### -చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** బాలాపూర్ కేంద్రంగా పని చేస్తున్న బండ్లగూడ ఖాల్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని గడచిన యాభై సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా సహకార సంఘ చరిత్రలో నిలిచి పోయే విధంగా తన రెండు దశాబ్దాల చైర్మన్ పాలనలో ఎంతో అభివృద్ధి చేశానని సొసైటీ చైర్మన్, డిసిసిబి మాజీ చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి స్పష్టం చేశారు. 1975వ సంవత్సరంలో స్థాపితమైన బండ్లగూడ ఖాల్సా సొసైటీ 50వ వార్షిక (స్వర్ణోత్సవ) సర్వసభ్య సమావేశం బాలాపూర్‌లో జరిగింది. చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి అధ్యక్షతన సిఇఓ ఎర్ర జైహింద్ కుమార్ ఆధ్వర్యంలో బాలాపూర్ గణేష్ మండపం వద్ద ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, గ్రామ మాజీ సర్పంచ్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ప్రత్యేక అతిథులుగా మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బండారి మనోహర్, బడంగ్‌పేట్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డిలు హాజరయ్యారు. సొసైటీ డైరెక్టర్లు, గత పాలకవర్గాల్లోని మాజీ డైరెక్టర్లు, సిబ్బంది, సొసైటీ సభ్యులైన రైతులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్న ఈ సమావేశంలో చైర్మన్ పెంటారెడ్డి మాట్లాడుతూ 2008 వరకు స్వంత భవనం లేని సొసైటీకి బాలాపూర్‌లోని స్వంత భవనం నిర్మించి లాకర్ సదుపాయం, కంప్యూటరైజేషన్ చేశామనీ అంతే కాకుండా కేవలం రైతులే కాకుండా మహిళలను కూడా సభ్యులుగా చేర్చుకొని గ్రూపులు తయారు చేసి లోన్లు ఇచ్చామని వివరించారు. బాల గణేష్ బహు



జ్యోతి ప్రజ్వలన చేసి సొసైటీ స్వర్ణోత్సవ సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి: చిత్రంలో వైస్ చైర్మన్ కొలను తిరుపతిరెడ్డి, సిఇఓ ఎర్ర జైహింద్, డైరెక్టర్లు ఉన్నారు

అభివృద్ధి లాంటి పలు పథకాలతో సొసైటీని అంచెలంచెలుగా అభివృద్ధి చేశామని ఆయన వెల్లడించారు. కాగా ఈ సమావేశంలో మాజీ మేయర్ పారిజాత చైర్మన్, డైరెక్టర్లను శాలువాలతో సన్మానించి స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సొసైటీ తరపున పెంటారెడ్డి అందరికీ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కొలను తిరుపతిరెడ్డి, డిసిఒ ప్రతినిధి రమాదేవి, సొసైటీ సిఇఓ ఎర్ర జైహింద్, మాజీ సిఇఓ పగుడాల ఈశ్వర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు కళ్లెం నిరంజన్‌రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం అరుణరెడ్డి, నీరుడు నర్సమ్మ, ఇబ్రాం బాలయ్య, కొంతం సంపత్‌రెడ్డి, మేకల మహేందర్, పన్నాల గోపాల్‌రెడ్డి, ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ సింగిరెడ్డి జైహింద్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు తలారి అశోక్ ముదిరాజ్, మేకల శ్రీశైలంలతో పాటు సిబ్బంది శ్రీకాంత్, రాధ, సాయి, పలువురు రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విజయ దశమి తర్వాత పెండింగ్ ఎన్ఎన్‌డిపి పనులు ప్రారంభించాలి

### ఎన్ఎన్‌డిపి అధికారులకు సబితారెడ్డి ఆదేశం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** విజయ దశమి తర్వాత బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్‌డిపి ట్రంక్ లైన్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె ఎస్ఎన్‌డిపి అధికారులతో అత్యవసర ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కురుస్తున్న వర్షాల కారణంగా ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్‌లలోని పలు కాలనీలు వరద ప్రభావానికి లోనై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఎస్ఎన్‌డిపి పనుల పురోగతిపై సబితారెడ్డి వారితో సీరియస్‌గా చర్చించారు. ఈ సందర్భగా ఆమె గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి సిఎం కెసిఆర్ పాలనలో మంజూరైన నిధులతో చేపట్టిన ఎస్ఎన్‌డిపి పనుల్లో మొత్తం ఎన్ని ప్రారంభమయ్యాయి... ఇంకా మొదలు కాని పనులు.. వాటికి గల కారణాలపై ఆరా తీశారు. అదే విధంగా ఎస్ఎన్‌డిపి పనుల్లో ఎన్ని పూర్తయ్యాయో ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇక పోతే ట్రంక్ లైన్ పనులపై కోర్టుల్లో కేసులు వేసిన వారి వివరాలను అడిగిన సబితారెడ్డి కేసుల స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం మీద రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో ఎస్ఎన్‌డిపి పనులకు సంబంధించి సమగ్ర నివేదికను తయారు చేసి ఇవ్వాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రజలకు మరో సారి ఇబ్బందులు తలెత్తకుండా ఈ దసరా పండుగ అయిపోయిన తర్వాత రెండు కార్పొరేషన్లలో ఎస్ఎన్‌డిపి పనులపై పూర్తి స్థాయిలో



ఎస్ఎన్‌డిపి అధికారులతో ప్రత్యేక సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

దృష్టి సారించి పూర్తి చేయాలని సబితారెడ్డి అధికారులను ఆదేశించారు.

**వరద సమస్యలపై అవగాహన లేని సిఎం**

గతంలో మాజీ సిఎం కెసిఆర్ వర్షాల ప్రారంభానికి ముందే సమీక్షలు నిర్వహించి సంబంధిత శాఖలను అప్రమత్తం చేసే వారని అయితే ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలన సాగిస్తున్నారని సబితారెడ్డి ఆరోపించారు. వర్ష ప్రభావిత ప్రాంతాలపై బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 1, 5 డివిజన్లలోని వినాయక హిల్స్, నవారు యాదిరెడ్డి, సౌభాగ్య లక్ష్మిపురం కాలనీల్లో ఆమె కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, నాయకులు బోయపల్లి శేఖర్‌రెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రాంరెడ్డి తదితరులతో కలిసి పర్యటించి బాధిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ఎస్ఎన్‌డిపి పనుల కోసం కోట్లాది రూపాయలు మంజూరైతే నేటి ప్రభుత్వంలో నిధులు నిలిపివేత కారణంగా ప్రజలు ముంపు సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. రెండవ దశ ఎస్ఎన్‌డిపి పనులు ప్రారంభమై పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని సబితారెడ్డి స్పష్టం చేశారు.

## అల్మాస్‌గూడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం చర్యలు చేపట్టాలి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వరద ప్రభావిత ప్రాంతాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టాలని కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి కోరారు. వరద ప్రభావిత కాలనీలైన న్యూ మధురాపురి, మధురాపురి, సిఎంఆర్, సివైఆర్, తదితర కాలనీల్లో స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంఆ ఆయన వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి బడంగ్‌పేట్ కమిషనర్ సరస్వతికి ఫోన్ చేసి వివరించారు. అయితే వరద ప్రభావిత కాలనీల్లో పర్యటిస్తూ వచ్చిన కమీషనర్ సరస్వతి, డిఇఇ వెంకన్న, ఎఇఇ హరీష్‌లకు మల్లారెడ్డితో పాటు కాలనీవాసులు వారికి సమస్యలు వివరించారు.

## దుర్గ నగర్‌లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న కాలనీ అధ్యక్షుడు జగన్నాథ్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్‌లోని దుర్గ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నెల 26వ తేది శుక్రవారం సాయంత్రం కుంకుమార్చన, 29వ తేది సోమవారం సాయంత్రం నిత్య పూజ అనంతరం జాగరణ, 30వ తేది మంగళవారం సాయంత్రం సద్దుల బతుకమ్మ సంబరాలు, అక్టోబరు ఒకటో తేది బుధవారం సాయంత్రం అమ్మవారికి అలంకరించిన వస్త్రములు, కలషం వేలం, అక్టోబరు 2వ తేది గురువారం సాయంత్రం జమ్మి పూజ అనంతరం రావణ దహనం, అక్టోబరు 3వ తేది శుక్రవారం సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, అనంతరం నిమజ్జనం ఉంటుందని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగ జగన్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూరం వెంకటేష్, కోశాధికారి కిరణ్ కుమార్‌లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## సరస్వతినగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సరస్వతినగర్ కాలనీ పార్కులో రూ.6.86 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌ను స్థానికులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, చిన్నారెడ్డి, నర్సింహారెడ్డి, బుస్స శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి ఆలయంలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు



ఉప్పల్ మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ తెల్కల మోహన్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శ్రీ మహంకాళి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్‌రెడ్డి, పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభాత దర్శనం, ఏకాదశ హారతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హోమం, సాయంత్రం ప్రదోషకాల, చుతుషష్టుపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు, నక్షత్ర హారతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బిక్కుమళ్ల చంద్రుడు, బిక్కుమళ్ల శ్రవణ్‌కుమార్, బిక్కుమళ్ల మహేష్ దంపతులు అన్నదానం చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు ఈగ ఆంజనేయులు, భాస్కర్, గుమ్మడవెల్లి కృష్ణ, మంద మురళి కృష్ణారెడ్డి, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, కన్నమైన నరేష్, శాగ శేఖర్,కర్ణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



రామంతాపూర్ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించిన దృశ్యం.

**రామంతాపూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటి చైర్మన్ బండారు వెంకట్రావ్, ఆలయ పండితులు పలిమామిడి నవీన్ ఆచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభా తసేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభా త దర్శనం, ఏకాదశ హారతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హోమం, సాయంత్రం ప్రదో షకాల, చుతుషష్టుపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకు మార్చనలు, నక్షత్ర హారతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదానం చేశారు. పది రోజుల పాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కమిటీ నేతలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

## తార్నాక డివిజన్‌ను పట్టించుకునే వారు లేరు : హరి



స్థానికులతో సమస్యలు తెలుసు కుంటున్న ఆలకుంట హరి

**తార్నాక, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** తార్నాక డివిజన్‌లోని సమస్యలు ఎక్కడి అక్కడే ఉన్నాయని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు ఆలకుంట హరి ఆరోపించారు. స్థానికులు ఫిర్యాదు మేరకు డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ నుంచి గెలిచిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి విదేశాలు తిరగడానికే సమయం సరిపోతుందని ఆరోపించారు. వారు నెలలో ఒకరోజు కూడా డివిజన్ పట్టించుకోవడంలేదన్నారు. వర్షాలు కురుస్తూ చాలా ప్రాంతాల్లో కొన్ని పాత స్థంబాల వల్ల షార్ట్ సర్క్యూట్ వస్తుందన్నారు. అదే విధంగా ఎక్కడ చెత్త అక్కడే ఉందన్నారు. ఈ విషయంలో సానిటేషన్ వారు కూడా స్పందించడంలేదన్నారు. మాణికేశ్వరీనగర్‌లో ఐరన్ విద్యుత్ పోల్ వల్ల వర్షం వచ్చినప్పుడు షాక్ సర్క్యూట్ వస్తున్నదని తనకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో తాను వెంటనే స్పందించి సంబంధించిన ఏఈకి సమాచారం అందించడం జరిగిందన్నారు. ఐరన్ స్తంబాన్ని మార్చి సిమెంట్ స్తంభం వేయాల్సిందిగా ఏఈని కోరినట్లు చెప్పారు. అదేవిదంగా ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే మార్చే విధంగా చర్యలు చేపడుతామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట నరసింహ,బోదాసు నాగరాజు,ప్రసాద్,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీ చెరువు కట్టపై రోడ్డు మరమ్మతు పనులు



పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ నగర్ చెరుకు కట్టపై గుంతల మయమైన రోడ్డును స్థానికులు ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ స్పందించి రోడ్డుపై మట్టి పోయించి ప్రమాదాలు జరుగకుండా రూ. 17 లక్షల వ్యయంతో తగిన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి రెడ్డి, నర్సింగ్‌రావు,కిరణ్, మక్బుల్, రామరాజు, సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్నగౌడ్, విఠల్ యాదవ్, భూపాల్‌రెడ్డి, దాసరి కర్ణ, కృష్ణ, తధితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అవతారం ఎత్తిన అమ్మ



అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లోని శ్రీదుర్గాభవాని శ్రీరేణుకఎల్లమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజైన బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాలయం వ్యవస్థాపకురాలు, గురుమాత, శ్రీమాతా శక్తిపీఠం దేవిఉపాసకురాలు సోమ వెంకటమ్మ ఆధ్వర్యంలో దుర్గమాత అమ్మవారికి నిత్యపూజా కార్యక్రమాలు శాస్రోయుక్తంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్ర మంలో జరుగుతున్నాయి. అన్నపూర్ణ అలంకరణలో భాగం గా అమ్మవారికి పలురకాల ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ అమ్మ అనుగ్రహం, ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని అన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల



బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి దేవాలయం కొత్తపేటలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఓచోట చేరి ఆట పాటలతో, కోలాటాలతో తొమ్మిది రోజుల పాటు ఆనందంగా జరుపుకొనే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసుగుప్త, ఎల్‌వి.కుమార్, సత్తయ్యగుప్త, ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, రమేష్, కాశం సుష్మ, జయశ్రీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైగల భాష ద్వారా విద్యాభ్యాసం చేయడంతో ఉన్నత స్థితికి చేరుకోగలరు : న్యాయవాది భాస్కర్



సమావేశంలో ప్రసంగిస్తున్న న్యాయవాది రాపోలు భాస్కర్, చిత్రంలో డైరెక్టర్ జానకి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** మాట వినికిడి లోపం గల విద్యార్థులు విద్య అభ్యసన సైగల భాషలో చేయడంతో ఉన్నత స్థితికి చేరుకోగలరని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ పేర్కొన్నారు. ఫిన్ బదిర ఆశ్రమ పాఠశాల లో జరిగిన అంతర్జాతీయ సైగల భాష దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఫిన్ సంస్థ ఆధ్వర్యంలో మాట వినికిడి లోపం గల నిరాశ్రయ నిరుపేద బాలబాలికలకు సైగల భాషతో చక్కటి చదువును అందిస్తున్న సంస్థను అభినందించారు. విద్యా బోధన అంశాలు పద్ధతులు, సైగల భాష గురించి ప్రత్యేక టీచర్ల ను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర చట్టాల గురించి ఎంపీడీవో అధ్యక్షులు, దివ్యాంగుల జాతీయ నాయకులు ఎం. శ్రీనివా స్ తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ జానకి. ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, అనిత్, వేణుగోపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి : వి.హన్మంతరావు



**ఉప్పల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** నిరుపేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులు కృషి చేయాలని మాజీ ఎంపి వి.హన్మంతరావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆధునిక రోబోటిక్ ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఉన్న ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ఉప్పల్ క్యాంపస్‌లో నాలుగు కొత్త ప్రత్యేక ఆరోగ్య బ్రాండ్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒనస్ రోబోటిక్ ఆసుపత్రిలో ఇప్పటికే అనేక రకాల సేవలు అందిస్తున్నారని, కొత్తగా నెక్స్ న్యూరో ఇన్స్టిట్యూట్స్, దయాసోల్ దయాబెటిక్ ఫుట్ సెంటర్స్, మైరా రోబోటిక్ ఫిజియో సెంటర్స్ మరియు క్యూరాక్స్ రీజెనరేటివ్ జాయింట్ సెంటర్స్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ వైద్యులు డా. బాలరాజు నాయుడు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రాజశేఖర్ పప్పు, ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డా.తేజస్వి రావు, డా. శ్రీధర్ జక్కెపల్లి, స్పైన్ సర్జన్ మరియు డా. పి. రవి కిరణ్, జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ పాల్గొన్నారు.